

www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 21 ఫిబ్రవరి 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





ఎంఎల్‌సిగా 'మేరిగ'..!

బీ-పామ్ అందజేసిన సిఎం - వైసిపి అధికారిక ప్రకటన



ముఖ్యమంత్రిని జగన్మోహన్‌రెడ్డిని కలిసిన ఎంఎల్‌సి అభ్యర్థి మేరిగ మురళి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : నెల్లూరు స్థానిక సంస్థల ఎంఎల్‌సి అభ్యర్థిగా వైసిపి సీనియర్ నాయ కులు మేరిగ మురళీని ఆపార్టీ అధిష్టానం ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి సోమవారం ప్రకటించారు.రాష్ట్ర వ్యాపితంగా ఎంఎల్‌సి అభ్యర్థులను ప్రకటిం చారు. మేరిగ మురళీ మూడు దశాబ్ధాలా నుంచి రాజకీయాల్లో క్రీయాశీలకంగా ఉన్నారు.గతంలో టిడిపిలో పనిచేశారు. ప్రస్తుతం వైసిపిలో దళిత నాయకులుగా ఉన్నారు. గతంలో వైసిపి జిల్లా అధ్యక్షుడుగా పనిచేశారు. గూడూరు డివిజన్ వైసిపి నాయకుడుగా ఓదశలో ఎంఎల్‌ఎ అభ్యర్థిగా ఉంటారని ప్రచారం జరిగింది. చివరి క్షణంలో టికెట్ కోల్పోయారు. ఇప్పుడు ఎంఎల్‌సి అభ్యర్థిగా రంగంలో దిగుతున్నారు స్థానిక సంస్థల్లో వైసిపి ఘన విజయం సాధించడంతో ఎంఎల్‌సి దాదాపు ఖరారైంది. 22న నామినేషన్ దాఖలు చేయనున్నారు. మేరిగ మురళి సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు. ఆయన నేతలు ముందుగా బీ-పామ్ అందుకున్నారు.

'కోటంరెడ్డి' అరెస్టుకు రంగం సిద్ధం..!

- పోలీసుల వ్యూహాత్మక ఎత్తుగడలు
- టిడిపి నేతలు 25 మందిపై ఫిర్యాదు
- పోలీసులు కేసు పెట్టింది 11 మందినే

వైసిపి రెబల్ నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అరెస్ట్‌కు రంగం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవల వైసిపిని వీడిన ఆయనపై వైసిపి నేతలు గరంగరంగా ఉన్నారు. రాజకీయంగా ఆయనను దెబ్బతీ యడానికి వ్యూహాలు రచిస్తున్నారు. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తానేమి తక్కువ కాదంటూ సై అంటున్నారు. నాలుగు నెలల కిందట టిడిపి నేత మాతంటి కృష్ణపై దాడిచేశారు. ఆ సమయంలో ఆయన 25 మందిపై ఫిర్యాదు చేశారు. వైసిపి నేతలుండడంతో అప్పటి నుంచి ఆ కేసును పోలీసులు పక్కన పడేశారు. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పార్టీని వీడడంతో ఆయనను అరెస్ట్ చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. పోలీసులు 11 మందిపై కేసు నమోదు చేశారు. ఇప్పుడు ఎంఎల్ఎ శ్రీధర్‌రెడ్డిని అరెస్ట్ చేయడానికి సన్నాహాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

వైసిపి తనతో విబేధించిన నేతలను ఎవరినీ వదలడం లేదు. ప్రతిపక్షాలైనా, స్వపక్షమైనా, పార్టీని వ్యతిరేకించినా వదిలిపెట్టడంలేదు. రాష్ట్ర వ్యాపితంగా దాడులు, ప్రతిదాడులు జరుగుతున్నాయి. రాష్ట్ర వ్యాపితంగా రాజకీయాలను ఓ కుదుపు కుదుపుతోన్న కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని రాజకీయంగా దెబ్బతీయడానికి వైసిపి వ్యూహత్మకంగా వ్యవహరిస్తుంది. నెల క్రితం వైసిపితో విభేదించిన శ్రీధర్‌రెడ్డి టిడిపిలో చేరుతున్నట్లు ప్రకటించారు. వైసిపికి దాదాపు దూరమైపోయారు.ఇదే సమయంలో వైసిపి పెద్దలపై విమర్శలు గుప్పిస్తున్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో కోటంరెడ్డిని ఒంటరి చేసి, ఇబ్బందులు గురిచే యడానికి వైసిపి పెద్దలు గట్టిగా పని చేస్తున్నారు. మరోవైపు టిడిపి నేతలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాపార్టీకి రావద్దంటూ కొందరు వ్యతిరేకిస్తున్నారు. ఆదాల ప్రబాకర్‌రెడ్డిని నెల్లూరు రూరల్ ఇన్‌ఛార్జ్‌గా నియమించారు. మొత్తం 26 మంది కార్పొరేటర్లను భయపెట్టి, బిల్లుల కోసం, ఇతర ఏ కారణాలతోనూ 17 మందిని వైసిపిలో చేరారు. 18 మంది సర్పంచ్‌ల్లో ఆయన వెంట కేవలం ఆరుగురు మిగిలారు. కార్పొరేటర్లు, సర్పంచ్‌లను దూరం చేసినా నేతలు, కార్యకర్తలు కోటంరెడ్డితో ఉన్నట్లు కనిపి స్తోంది. ఇటీవల మూడు చోట్ల నిర్వహించిన సభలు ఘన విజ యం అయ్యాయి. నేతలు, కార్యకర్తల మనోధైర్యం దెబ్బతినేలా వైసిపి అధిష్టానం వ్యూహాలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని అరెస్ట్ కోసం రంగం సిద్ధమై నట్లు తెలుస్తోంది..



ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఎంఎల్ఎ

'కోటంరెడ్డి' అరెస్ట్‌కు రంగం..!

నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అరెస్ట్‌కు రంగం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. వైసిపి మారడంతో టిడిపి నేతపై దాడిచేసిన కేసు వైసిపి అధిష్టానానికి, జిల్లా పోలీసు అధికారులకు గుర్తుకొచ్చాయి. నాలుగు నెలల క్రితం కోటంరెడ్డిపై అసభ్య పదజాలం చేశారనే అల్లాభక్షుపై దాడికి ప్రయత్నం చేశారు. దొరక్కపోవడంతో ఆయన స్నేహితుడు మాతంగి కృష్ణపై మూకుమ్మడి దాడిచేశారు. అప్పట్లో పోలీసులకు 25 మంది పేర్లతో ఆయన ఫిర్యాదు చేశారు. వాస్తవంగా వైసిపి నేతలను పోలీసులు అప్పుడే అరెస్ట్ చేయాల్సి ఉంది. అధికారపార్టీ కావడంతో నోరు మెదపలేదు. ఆ కేసు ఏమైందో కూడా ఎవరికి తెలియదు. ఇటీవల శ్రీధర్‌రెడ్డి పార్టీ మారడంతో ఆ కేసును వైసిపి నేతల ఒత్తిడితో పోలీసులు బయటకు తీశారు. వైసిపి ముఖ్యనేత ఒకరు పోలీసు అధికారిని పిలిచి అరెస్ట్ చేయాలని ఆదేశించినట్లు తెలిసింది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు మాజీ కార్పొరేటర్ శ్రీధర్‌రెడ్డి అనుచరుడు తాటి వెంకటేశ్వర్లుతోపాటు జావిద్, మన్నేపల్లి రఘును అరెస్ట్ చేశారు. మరుసటి రోజు డిఎస్‌పి మీడియా సమావేశం ఏర్పాటుచేసి, ఈ కేసులో మొత్తం 11 మంది ఉన్నారని, ముగ్గురిని అరెస్ట్ చేశామని, ఇంకా ఉన్నారని ప్రకటించారు.ఏ 8గా నెల్లూరు ఎంఎల్ఎ శ్రీధర్‌రెడ్డి పేరు ఉందని చెప్పారు. మరిన్ని అరెస్ట్‌లు ఉంటాయని సూచన ప్రాయంగా తెలిపారు. ఇప్పుడు అ ప్రయత్నాలు సాగుతున్నట్లు తెలుస్తోంది. టిడిపి నేతలు మాతంగి కృష్ణ మీడియా సమావేశం ఏర్పాటు చేసి, మొత్తం 25 మంది ఉన్నారని తెలిపారు. ఏ క్షణమైనా శ్రీధర్‌రెడ్డిని అరెస్ట్ చేసే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఏం జరుగుతుందో చూడాలి. శ్రీధర్‌రెడ్డిని అరెస్ట్ చేస్తే ప్రజల్లో మరింత సానుభూతి వస్తుందని వైసిపినేతలు కొందరు చెబుతున్నారు. ఏం జరుగుతుందో చూడాలి.



మాట్లాడుతున్న కమిషనర్ హరిత

సర్వే పనులు వేగవంతం : కమిషనర్

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన శాశ్వత భూ హక్కు-భూ రక్ష పథకం నిర్వహణలో భాగంగా నగర వ్యాప్తంగా రీ సర్వే పనులను వేగవంతం చేయాలని కమిషనర్ హరిత ఆదేశించారు. శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకం నిర్వహణపై కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ లో రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ విభాగాలతో సమీక్షా సమావేశాన్ని సోమవారం నిర్వహించారు.కమిషనర్ మాట్లాడుతూ వార్డు సచివాలయ అడ్మిన్, ప్లానింగ్, రెవెన్యూ సెక్రెటరీలను సమన్వయపరచి రీ సర్వే పనులను పూర్తి చేయాలని సూచించారు. నగర వ్యాప్తంగా ఉన్న అన్ని అసెస్మెంట్ నెంబర్లను అడ్మిన్ సెక్రెటరీలతో ఫీల్డ్ వెరిఫికేషన్ చేయించి వారి లాగిన్ ల ద్వారా సిడిఎంఎ పోర్టల్ లో అప్లోడ్ చేయించాలని కమిషనర్ ఆదేశించారు. డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, తహసీల్దార్, డిప్యూటీ తహశీల్దార్ లు, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి



నినాదాలు చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనంగా రూ.24 వేలు అందజేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో, పరిశోధన కేంద్రాల్లో రోజువారి కూలీలుగా పనిచేస్తున్న వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం రూరల్ నియోజకవర్గ పరిధిలోని ఆకుతోట ప్రాంతంలోని ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ పరిశోధన స్థానం కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. సిఐటియు రూరల్ అధ్యక్ష కార్యదర్శులు కొండా ప్రసాద్ ,కిన్నెర కుమార్ మాట్లాడుతూ ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ పరిశోధన స్థానం నందు వ్యవసాయ కార్మికులుగా గత 20 సంవత్సరాలుగా 52 మంది కార్మికులు రోజువారి కూలీలుగా పని చేస్తున్నారన్నారు. ప్రభుత్వం వారందరికీ ఉద్యోగ భద్రత కల్పిస్తూ పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ జిల్లా గౌరవ అధ్యక్షులు నరమాల సతీష్ , సిఐటియు రూరల్ నాయకులు కట్ట సతీష్ , వ్యవసాయ కార్మికుల నాయకులు వి. శ్రీదేవి, ఎన్. రమ్య, ఆర్. సుబ్బమ్మ, ఆర్. రాజేశ్వరి, సిహెచ్ శాంతమ్మ ఉన్నారు.

'ప్రజా ఆశీస్సుల యాత్ర'కు సన్నద్ధం



సమావేశంలో అనుచరులనుద్దేశించి మాట్లాడుతున్న ఎంఎల్ఎ శ్రీధర్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు

రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి నియోజకవర్గంలో మరో సుదీర్ఘ యాత్రకు సిద్ధమవుతున్నారు. అనుమానం ఉన్నచోట, అవమానం జరిగిన చోట తాను ఇమ డలేనంటూ అధికార పార్టీకి దూరమైన కోటంరెడ్డి తన నియోజకవర్గంలో ప్రజలతో సంబం ధాలు మరింత బలపడటమే లక్ష్యంగా ఎప్రిల్ నుంచి ప్రజా ఆశీస్సుల యాత్ర చేపట్టేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు నగరంలోని రూరల్ ఎంఎల్ఎ కార్యాలయంలో తన ముఖ్య అనుచరులు, నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. తాను నిర్వహించబోనున్న 'ప్రజా ఆశీస్సుల యాత్రకు సంబంధించి పలు అంశాలను ఆయన చర్చించారు. అతి త్వరలో నిర్వహించనున్న ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి జాతర కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసుకొన్న అనంతరం సుదీర్ఘంగా 141 రోజులు పాటు ఈ యాత్ర కొనసాగేలా ప్రణాళిక రూపొందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రూరల్ నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల బాగోగులు తెలుసు కోవడంతో పాటు వారి ఆశీస్సులను అందుకోవటమే లక్ష్యంగా ఈ యాత్ర కొనసాగుతుంది. దీర్ఘకాలిక ప్రణాళికను దష్టిలో ఉంచుకొని నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో మరింత బలపడటమే లక్ష్యంగా రూరల్ ఎంఎల్ఎ అడుగులు వేస్తున్నట్లు తెలుస్తుంది.

ఫిల్టింగ్ స్టేషన్‌లో తనిఖీ

ప్రజాశక్తి -పొదలకూరు : పొదలకూరు ఐ ఎస్ ప్రసాద్, సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్ ఐ. రవి పొదలకూరు టౌన్ పరిధిలోని సంగం రోడ్డు సెంటర్ వద్ద నున్న దామోదర్ పెట్రోల్ బంక్, గేట్ సెంటర్ వద్ద గల శ్రీ శ్రీనివాస ఫిల్లింగ్ స్టేషన్, మర్రిపల్లి వద్ద నున్న నాయారా తాజ్ ఫిల్లింగ్ స్టేషన్లలో తనిఖీలు చేపట్టారు. పెట్రోల్, డీజల్ నాణ్యత ప్రమాణాలు, స్టాక్ పొజిషన్, కస్టమర్ల సౌలభ్యం కోసం ప్రభుత్వం నిర్దేశించి డ్రింకింగ్ వాటర్, టాయిలెట్స్, వాహనాలకు ఫ్రీ ఎయిర్ తదితర వసతులను పరిశీలించినారు.

ఆహారం పంపిణీ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండలంలోని నరుకూరుకు చెందిన ఊడా కిశోర్, ఊడా నవీన్‌లు అన్న దమ్ములు. వారు శుభాకార్యాలు, ఫంక్షన్స్ తదితర కార్యాలలో మిగిలిన ఆహారాన్ని వృథా కాకుండా సేకరించి ఆ చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో ఉండే నిరుపేదలకు పెట్టి వారి ఆకలిని తీర్చుతున్నారు. వథాగా పారబోసే ప్రతి మెతుకుతో మరొకరి ఆకలి తీర్చాలన్న ఆ అన్నదమ్ముల ఆలోచనకు ప్రతి ఒక్కరు సెల్యూట్ చేస్తున్నారు. నిరుపేదల ఆకలి తీర్చుతున్న అన్నదమ్ములు కిశోర్, నవీన్ ల ను గ్రామస్థులు అభినందిస్తున్నారు.

సచివాలయంలో తనిఖీ

ప్రజాశక్తి -ఉలవపాడు : మండలంలోని వీరేపల్లి, చాగొల్లు గ్రామ సచివాలయంలో సోమవారం ఎంపిడిఒ ఎల్ చెంచమ్మ తనిఖీ నిర్యాహించారు. ఆమె సచివాలయం సిబ్బంది పనితీరు పలు రికార్డులను పరిశీలించారు. పలు సూచనలు చేశారు. ఎఒ శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ సుభాషిణి, పంచాయతీ కార్యాదర్శిలు భార్యారరావు, వంశీ కష్ణ ,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

తారకరత్న మృతి తీరని లోటు : టిడిపి

ప్రజాశక్తి-నెల్లూరు : నందమూరి తారకరత్న మరణంతో పార్టీ ఒక యువ కిశోరాన్ని కోల్పోయామని, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో నందమూరి తారకరత్న మతికి సంతాపంగా టిడిపి నేతలతో కలిసి తారక రత్న చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తారకరత్నతో తనకు ఉన్న సంబం ధాలు గురించి వివరించారు. 2019 ఎన్నికల్లో రూరల్ నియోజకవర్గంలో తన గెలుపు కోసం ప్రచారం చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జెన్నీ రమణయ్య, సురేంద్ర బాబు, పెంచల్ నాయుడు, సాబీర్ ఖాన్, మైనుద్దిన్, కప్పిర శ్రీనివాసులు, భూలక్ష్మీ, అల్లాబక్షు, కోమరి విజయ, శ్రీదేవి, సుశీలమ్మ, రేవతి, ఆషిక్, ఇక్బాల్, అశ్లాం, సుబ్రహ్మణ్యం, ఆనంద్, వెంకట శేషు, ఉప్పు భాస్కర్, సికారి భాస్కర్, నారా శ్రీనివాసులు, చోటు పాల్గొన్నారు.



నెల్లూరులో తారకరత్న చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి -కందుకూరు : టిడిపి కేంద్ర కార్యాలయంలో తారకరత్నకు టిడిపి నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ నివాళుర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తారకరత్న మరణం టిడిపికి, సిని రంగానికి తీరని లోటు ఆని చెప్పారు.



తారకరత్న చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఇంటూరి రాజేష్

రాపూరు : రాపూరు పట్టణంలో టిడిపి నాయకులు తారకరత్న నివాళి అర్పించారు. వెంకటగిరి ఇన్‌ఛార్జి కురుగొండ్ల రామకష్ణ ఆదేశాల మేరకు తిరుపతి పార్లమెంట్ జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు మరియు పట్టణ అధ్యక్షులు షేక్ ముక్తార్ గారి ఆధ్వర్యంలో తారకరత్న చిత్రపటానికి నివాళి అర్పించారు. ఆ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు డాక్టర్ గజరా వేణుగోపాల్, సంకల పాపయ్య గారు షేక్ గౌస్ మద్దిన్, సయ్యద్ మహబూబ్ బాషా, రాపూర్ మండల మైనార్టీ అధ్యక్షులు మహిళా నాయకురాలు సయ్యద్ జ్యోతి, పటాన్ ఖలీల్ బత్తల సాయికుమార్ ఉన్నారు.



రాపూరులో..

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించండి..!



నెల్లూరులో..

ప్రజాశక్తి-నెల్లూరు: శాసనమండలి ఎన్నికలకు సంబంధించి పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపును ఆకాంక్షిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నగరంలోని పలు డివిజన్లలో ప్రచారం ఊపందుకుంది. సోమవారం నగరంలోని 52వ డివిజన్ ప్రాంత పరిధిలోని రంగనాయకుల గుడి ప్రాంతంలో, 36వ డివిజన్‌లోని బొల్లినేని సెంటర్, 26వ డివిజన్‌లోని టీచర్స్ కాలనీ ప్రాంతంలో ప్రజా సంఘాల నాయకులు పర్యటించి ఉద్యోగులు, ఉపాధ్యాయులు సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్ష్య ధోరణిని ఓటర్లకు వివరిస్తూ ముందుకు సాగారు. నూతన విద్యావిదానం అమలు పేరుతో ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని, వాటిని ఎదుర్కొనేందుకు ఎంఎల్‌సి ఎన్నికల్లో పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులకు తమ మొదటి ఓటును వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. టెక్కేమిట్ట ప్రాంతంలో ఆటో కార్మిక సంఘం ఆధ్వర్యంలో వరుసగా నాలుగో రోజు ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారం కార్యక్రమం నిర్వహిం చారు.. డివైఎఫ్ఐ నాయకులు ఎం.వి. రమణ, సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య,సిఐటియు రూరల్ అధ్యక్షులు కొండా ప్రసాద్, కమిటీ సభ్యులు ఎన్. మాలకొండయ్య, ఆవాజ్ రూరల్ కమిటీ నాయకులు ఎండి గయాజ్, సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు దేవతాటి సంపత్‌కుమార్, శాఖ కార్యదర్శి ఎస్‌కె కాలేషా,ఎస్‌కె చాంద్‌బాషా, బి.వెంకటేశ్వర్లు, ఎస్‌కె గౌస్‌బాషా ,రూరల్ ఆటో కార్మిక సంఘం కార్యదర్శి సుధాకర్, ఆర్‌టిసి ఆటో స్టాండ్ సుబ్బయ్య, ఉపాధ్యక్షులు చందు, ఆటో శాఖ కార్యదర్శి టి.వెంకితదితరులు పాల్గొన్నారు.

రూరల్ మండలంలో..

: సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ. పేద ప్రజల పక్షాన, ఉద్యోగుల, నిరుద్యోగుల సమస్యల పైన తమ వాణిని వినిపిస్తున్న పిడిఎఫ్ గ్రాడ్యుయేట్స్ ఎంఎల్‌సి అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ, నెల్లూరు రూరల్ మండలం పొట్టే పాలెం గ్రామంలో గ్రాడ్యుయేట్స్ ఓటర్స్ ను కలిసి ఓటు వేయాలని కోరారు. నెల్లూరు రూరల్ మండల కార్యదర్శి ఆలూరు తిరుపాలు, నాయకులు ముత్యాల నాగయ్య, ఎడవల్లి రమణయ్య, ఎస్‌కె షరీఫ్, ఎస్‌కె.రియాజ్ పాల్గొన్నారు.



నెల్లూరు రూరల్ మండలంలో...

ప్రజాశక్తి-వలేటివారిపాలెం : రైతులు, ఉద్యోగులు, ఉపాధ్యాయ, కార్మికుల సమస్యలపై పోరాటం చేసే పిడిఎఫ్ అభ్యర్థుల విజయానికి సహకరించాలని ఓటర్లకు సిఐటియు, రైతుసంఘం నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు. వలేటివారిపాలెంలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి కాలనీలతోపాటు పాటు చిన్నపాలెంలో ఇంటింటికి తిరుగుతూ, ఓటర్లను కలిపి కరపత్రాలను పంపిణీ చేశారు. గ్రాడ్యుయేట్, టీచర్ అభ్యర్థులు మీగడ వెంకటేశ్వరరెడ్డి, పొక్కిరెడ్డి బాబురెడ్డిలకు మార్చి 13వ తేదీన జరిగే ఎంఎల్‌సి ఎన్నికల్లో తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. సిఐటియు జిల్లా నాయకులు జివిబి కుమార్, రైతుసంఘం జిల్లా నాయకులు మాదాల రమణయ్య, సిఐటియు మండల కార్యదర్శి సాదు చెన్నకేశవులు, జనవిజ్ఞాన వేదిక నాయకులు దాసరి తిరుమలరావు, కెవిపిఎస్ నాయకులు నేలకూరి వెంకటేశ్వర్లు ఉన్నారు.



వలేటివారిపాలెం మండలంలో..



నిరసన వ్యక్తం చేస్తున్న టిడిపి నాయకులు

ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి...

ప్రజాశక్తి -కందుకూరు :కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో పట్టణంలోని 12వ వార్డు పోతురాజు మిట్ట ప్రాంతంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ ఎంఎల్ఎ డాక్టర్ దివి శివరాం, పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షులు మంగపాటి శ్రీనివాసరావు, ఇతర నాయకులు వార్డులోని ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. వార్డులో రచ్చబండ నిర్వహించారు. దివి శివరాం మాట్లాడుతూ చంద్ర బాబు నాయుడు, జగన్మోహన్ రెడ్డి పరిపాలనలోని తేడాలను ప్రజలు గమనించి, రాబోయే ఎన్నికల్లో ఓటు వేయాలని శివరాం సూచించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయాన్ని ఎవరూ ఆపలేరన్నారు. వార్డు నాయకులు సయ్యద్ గౌస్, గొట్టుముక్కల గోవర్ధన్, నారాయణ, రుద్రబోయిన బాలకష్ణ, వెంకట సుబ్బయ్య, తన్నీరు రాజశేఖర్, మంగపాటి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ నాయకులు చిలకపాటి మధు, చదలవాడ కొండయ్య, కూనం కోణం నరేంద్ర, పార్లమెంట్ కమిటీ నాయకులు గోచిపాతల మోషే ఉన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి -కందుకూరు :కందుకూరు ఎస్ఇబి స్టేషన్ పరిధిలో ఉన్నతధికారుల ఆదేశాలు మేరకు చేపట్టిన తనిఖీలలో స్థానిక గుర్రం వారి పాలెంకు చెందిన పల్లపు మాల్యాద్రి అనే వ్యక్తి వద్ద పుదుచ్చేరి నుంచి అక్రమంగా తీసుకొచ్చిన 55 నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం సీసాలను గుర్తించి అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు కందుకూరు సెబ్ ఇన్‌స్పెక్టర్ డి.వెంకటేశ్వర్లు తెలిపారు. ఒక్కో మద్యం సీసా 750 ఎంఎల్ పరిమాణంలొ ఉందన్నారు. అక్రమంగా మద్యం తీసుకొచ్చి కందుకూరు ప్రాంతంలొ అధిక ధరలకు అమ్ముతున్న విషయం తెలుసుకున్న స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో కందుకూరు వారు సదరు వ్యక్తి పై నిఘా ఉంచి సెబ్ సి.ఐ డి. వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో సెబ్ ఎస్ఐ.డి. మౌలాలి ఆధ్వర్యంలో జరిపిన తనిఖీలలో కేసరి గుంట ప్రాంతంలో చాకచక్యంగా గుర్తించి అదుపులోనికి తీసుకుని కేసు నమోదు చేశారు. ఈ తనిఖీలలో సెబ్ ఎస్.ఐ డి. మౌలాలితో పాటు సెబ్ సిబ్బంది పాల్గొన్నారు.



మాతృభాష దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని కస్తూరిదేవి పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకొని నెల్లూరు రచయితల సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. సోమ వారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలుగు భాషా సమితి అధ్యక్షులు చలంచర్ల భాస్కర్ మాట్లాడుతూ అంతర్జాతీయ మాతభాషా దినోత్సవ నేపథ్యాన్ని వివరించారు. బంగ్లాదేశ్ ప్రజలు మాతభాష కోసం పోరాడి అమరులై, ప్రపంచంలో స్ఫూర్తిని నింపారని, దాని కారణంగానే యునెస్కో అంతర్జాతీయ మాతభాషా దినోత్సవాన్ని ప్రకటించిందని తెలిపారు. మాతభాషను కాపా డుకునేందుకు ప్రతి ఒక్కరూ ఉద్యుక్తులు కావాలని ఆకాంక్షించారు. భారతప్రభుత్వ క్షేత్ర ప్రచార అధికారి పరవస్తు నాగసాయి సూరి మాట్లాడుతూ, ప్రపంచంలో 6000కు పైగా భాషలు ఉన్నప్పటికీ, అందులో 40 శాతం భాషల్లో వాటిని మాట్లాడే ప్రజలు విద్యను అందుకోలేకపోతున్నారని తెలిపారు. నెల్లూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు జయప్రకాష్, పాతూరి అన్నపూర్ణ మాట్లాడుతూ, తెలుగు భాష ఎంతో మధురమైనదని, ఇలాంటి భాషకు వారసులం అయినందకు గర్వించాలని తెలిపారు.అంతర్జాతీయ మాతభాష దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అంతకు ముందు తెలుగు తల్లి చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. కరి మద్దెల నరసింహారెడ్డి, వేదం సూర్యప్రకాష్, రూడ్స్ సంస్థ చైర్మన్ రసూల్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వనజ, నజ్మా, అరుణ, భారతి పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకటుకున్నాయి.



బహుమతులు అందజేస్తున్న దృశ్యం

మంత్రి 'కాకాణి' ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి -పొదలకూరు :రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సోమవారం పట్టణంలోని విష్ణేశ్వర, కామాక్షితాయి సమేత రామలింగేశ్వర స్వామి వారిని దర్శిం చుకున్నారు. తొలుత మేళతాళాలతో అర్చకులు ఆయన్ను వేదమంత్రాల నడుమ ఆహ్వానం పలికారు. మంత్రి కాకాణి పేరున ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాకాణి మాట్లాడుతూ ఈ ఏడాది పొదలకూరులో మహా శివరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయన్నారు. ఆలయ పాలక మండలి ఛైర్మన్ తన్నీరు సుబ్ర హ్మణ్యం, సహకరించిన స్థానిక నాయకులను అభినందించారు. వేణుంబాక చంద్రశేఖర్ రెడ్డి, బచ్చల సురేష్ కుమార్ రెడ్డి, ఉపసర్పంచ్ వాకాటి శ్రీనివాసులు రెడ్డి, ఎం. శేఖర్ బాబు, మదిరెడ్డి రమణారెడ్డి, ఊకోటి లక్ష్మీ నారాయణ, చొప్పా వెంకటేశ్వర్లు, జయమూర్తి రెడ్డి, అంజాద్, గంగవరపు వేణుగోపాల్ రెడ్డి, దాదాబత్తిన భాస్కర్ రెడ్డి, బసవనూరు హరి ప్రసాద్, కండె వాసు పాల్గొన్నారు.

పాఠశాలలో తనిఖీ

ప్రజాశక్తి -గుడ్లూరు :జిల్లా ఎఎంఒ సుధీర్ సోమవారం మధ్యాహ్నం తెట్టులో ఎంపియుపి పాఠశాలలో ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఉపాధ్యాయుల డెయిరీ, లెస్సన్ ప్లాన్లు, పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. తరగతి గది పరిశీలించి విద్యార్థుల వర్క్ బుక్, నోట్స్‌లు పరిశీలించారు. విద్యార్థులు తమ సామర్థ్యాలు మెరుగు పర్చు కోవటానికి అదనపు తరగతులు నిర్వహించాలి అని సూచనలు చేశారు.



వాహనాలు ప్రదర్శన

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలో కెనరా బ్యాంక్ ప్రాంతీయ కార్యాలయం, రిటైల్ అసెట్ హబ్ సంయుక్తంగా సోమారం మెగా రీటైల్ లోన్ ఎక్స్పో నిర్వహించారు. హ్యుందాయ్, హెరీండా, మారుతి, కియా , స్కోడా మొదలైన అన్ని ప్రధాన కంపెనీలకు చెందిన కార్ డీలర్లు వాహనాలను ప్రదర్శించారు.ఈ ఎక్స్పోను కెనరా బ్యాంక్ రీజినల్ హెడ్ శ్రీనివాస్ కన్నన్ డివిజనల్ మేనేజర్ రిటైల్ అసెట్ హబ్ ఎల్ కష్ణ కుమార్ ప్రారంభించారు. మేళాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సీనియర్ మార్కెటింగ్ మేనేజర్ వీరేంద్ర నాథ్ రెడ్డి పిలుపునిచ్చారు.



తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

శ్మశానానికి దారి కల్పించండి సారూ..!

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మండలంలోని అప్పారావుపాలెం గ్రామంలో శ్మశానికి దారి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, దారి కల్పించాలని తహశీల్దారుకు సోమవారం ఎస్‌సికాలనీ వాసులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సార్లు అధికారులకు విన్నవించుకున్నా ఫలితం కనిపించడం లేదని, అందేరూ మరొకసారి తహశీల్దార్‌కు విన్నవించుకోవాలని వినతి పత్రం అందజేసినట్లు కెవిపిఎస్ జిల్లా నాయకులు ఆత్మకూరు నాగయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ అప్పారావుపాలెం గ్రామ అగ్రకులాలవారు అడ్డుకుంటున్నారన్నారు. ఇకనైనా ఆగ్రామాన్ని సంబంధించి ఆ గ్రామ దళితులకు శ్మశానానికి దారికల్పించాని తహశీల్దార్‌ను కోరారు. కార్యక్రమంలో వెంకట్, శేషాద్రి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎస్‌ఐకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-జలదంకి



స్థానిక పోలీసు స్టేషన్లలో నూతనంగా ఎస్‌ఐగా బాధ్యతలు చేపట్టిన జి.వీరేంద్ర బాబును ఎపి వ్య.కా.సం. జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు, డి రమేష్ కుమార్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు డిహెచ్ పిఎస్ డైరీ అందజేశారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ అసాంఘిక కార్యకలాపాలు జూదం అక్రమ మద్యం విక్రయం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.

వైభవంగా గంధ మహోత్సవం

ప్రజాశక్తి-సంగం

సంగం మండలం దువ్వూరు గ్రామంలోని శ్రీశ్రీశ్రీ హజరత్ ఖాజా గరీబ్ నవాజ్ మొయినుద్దీన్ చిష్టి రహమతుల్లా అలై అజ్మీరి స్వామి వారి గంధ మహోత్సవం సోమవారం ఆస్తానా ఏ నూరియాలో హజరత్ షేక్ భాషా సాహెబ్ నూరి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా మేళతాళాల నడుమ గంధ మహోత్సవాన్ని గ్రామంలోని పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. గంధం ఆస్థాన ఏ నూరియాకు చేరుకున్న అనంతరం ముస్లిం మత పెద్దలు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు గంధ మహోత్సవాన్ని తిలకించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆస్థాన ఏ నూరియా కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

నిందితుడు అరెస్ట్

ప్రజాశక్తి-మర్రిపాడు



డిసిపల్లి వద్ద అక్రమంగా మద్యాన్ని తరలిస్తున్న వ్యక్తిని సోమవారం సెబ్ అధికారులు పట్టుకున్నారు. ఆత్మకూరు మండలానికి చెందిన మల్లె చిన్నయ్య 14 మద్యంబాటిళ్లను అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో పట్టుకున్నారు. సెబ్ అధికారులు నిందుతున్ని ఉదయగిరి ఎక్సైజ్ కార్యాలయానికి తరలించారు. కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచారు. దాడులలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.



పందెం రాయుళ్లు అరెస్ట్

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని ఇర్లపాడు పరిసర ప్రాంతాలలో కోడి పందేలు నిర్వహిస్తున్నారన్న సమాచారంతో స్థావరాలపై ఆత్మకూరు సిఐ నాగేశ్వరరావు ఎస్‌ఐ విశ్వనాధ్‌రెడ్డి ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 5మంది పందెం రాయుళ్లు, 11కోడిపుంజులు, 4మోటార్ బైక్‌లు, 5సెల్ ఫోన్లు, రూ.2180లు నగదును స్వాధీనం చేసుకొని స్టేషన్‌కు తరలించామని ఎస్‌ఐ తెలిపారు. ఈ దాడులలో ఎఎస్‌ఐ శ్రీనివాసులు రెడ్డి, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.



ఘటనాస్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్‌ఐ నాగార్జునరెడ్డి

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-సంగం

మండలంలోని రాంపు సమీపంలో జాతీయ రహదారిపై సోమవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆత్మకూరు వైపు వెళ్తున్న రెండు బైక్‌లను నెల్లూరు వైపు వెళ్తున్న ఓ కారు వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒక బైక్ పై వెళ్తున్న వారికి స్వల్ప గాయాలవగా.. మరో బైక్ పై వెళ్తున్న యువకుడికి తీవ్ర గాయాలై 108 లో ఆసుపత్రికి వెళ్తూ మార్గం మధ్యలో మృతి చెందారు. ఎస్‌ఐ నాగార్జున రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడు బుచ్చిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన నక్కా శివకుమార్‌గా పోలీసులు గుర్తించారు. యువకుడి మృతితో ఆసుపత్రిలో కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి.

అటకెక్కిన సంక్షేమ పథకాలు : టిడిపి

ప్రజాశక్తి-కావలి



మాట్లాడుతున్న టిడిపి మైనారిటీ నాయకులు

టిడిపి ప్రభుత్వ హయాంలో ఉన్న ముస్లిం సంక్షేమ పథకాలన్నీ అటకెక్కించిన ముస్లిముల ద్రోహి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి అని ముస్లిం మైనారిటీ నేతలు విమర్శించారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశాను సారం ముస్లింమైనారిటీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీ నేతలు మాట్లాడుతూ నిన్నటి రోజున అన్సర్ అనే వ్యక్తి జగన్మోహన్ రెడ్డి రూ.20వేల కోట్లు ముస్లిం మైనారిటీల కోసం మంజూరు చేశారని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఇదే వాస్తవమైతే మైనారిటీలకు ఏమేమి పనులు చేశారో చెప్పాలని ప్రశ్నించారు. జగన్‌రెడ్డి ఎన్నికల ముందు ముస్లిములకు అనేక హామీలు ఇచ్చి, నేడు మాట తప్పి, ముస్లింలకు తీరని అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. టిడిపి ముస్లిం మైనారిటీల కోసం ప్రవేశపెట్టిన దుల్హన్ పథకం, రంజాన్ తోఫా, విదేశీ విద్య వంటి అనేక పథకాలను ఇప్పుడు రద్దుచేసి ముస్లిముల అభివృద్ధికి తోడ్పడు తున్నామని చెప్పుకోవడం వైసిపి ప్రభుత్వ బుద్ధికి పరాకాష్టగా వర్ణించారు. రాష్ట్రంలో మహిళలకు కనీస రక్షణ కరువైందని ఈ ప్రభుత్వం కేవలం మాటలకే పరిమిత మైందని ధ్వజమెత్తారు. ఈ విషయాలు అన్నింటినీ ప్రజల్లోకి తీసుకెళ్లి ముస్లిములను చైతన్య పరుస్తా మని తెలిపారు. ముస్లిం మైనార్టీ లకు రావాల్సిన హక్కులు సాధించేంత వరకు టిడిపి పోరాడుతూ ఉంటుందని తెలియజేశారు. సమావేశంలో రాష్ట్ర మైనారిటీ విభాగం కార్యనిర్వాక కార్యదర్శి షేక్.మస్తాన్, కార్యదర్శి షేక్ ఖాదర్ బాషా, పట్టణ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అబ్దుల్ రహీం, రూరల్ మైనారిటీ సెల్ అధ్యక్షులు రఫీ, పట్టణ మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు సంధాని, పట్టణ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి హఫీజ్, రూరల్ ప్రధాన కార్యదర్శి అహ్మద్, మైనారిటీ నాయకులు మన్సూర్, పఠాన్ అమీర్ ఖాన్, సయ్యద్ భాషా, తదితరులు పాల్గొన్నారు.

రియల్టర్‌పై చర్యలు తీసుకోవాలి

ఆర్‌డిఒకు ఫిర్యాదు చేస్తున్న ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక

ప్రజాశక్తి-కావలి



ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ముసునూరు, బుడమగుంట, కొనదిన్నె గిరిజన కాలనీలలో గిరిజనులు కనిపించకుండా ఎత్తైన అడ్డుగోడలు కట్టి, సాంఘిక బహిష్కరణకు గురిచేస్తున్న రియల్టర్లపై తగు చర్యలు తీసుకుని, గిరిజనులకు ఆత్మస్థైర్యం కల్పించాలని "ప్రజా స్వామ్యపరిరక్షణ వేదిక" నాయకులు ఆర్.డి.ఒ. వి.కె.శీనానాయక్‌ను కోరారు. సోమవారం స్థానిక ఆర్. డి.ఒ. కార్యాలయంలో ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్యం పడకేసిందని, తగుచర్యలు చేపట్టాలని కోరారు. తాగునీటి సమస్యపై యుద్ధ ప్రతిపదికన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి.పెంచలయ్య, సిపిఐ నాయకులు కొప్పర్తి నాగరాజు, సిపిఐ.ఎం.ఎల్. న్యూ డెమోక్రసీ నాయకులు కరవది భాస్కర్, జనసేన నాయకులు పొబ్బా సాయివిఠల్, టిడిపి నాయకులు జ్యోతి బాబురావు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నాయకులు పి.మహేష్, తదితరులు పాల్గొన్నారు.

రవిబాబుకు ఎంఎల్‌సి పదవిపై హర్షం

ప్రజాశక్తి-అల్లూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కుంబా రవిబాబుకి ఎంఎల్‌సి పదవి కేటాయించినందుకు సోమవారం నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా చైర్మన్, వైసిపి ఎస్‌టిసెల్ మండల అధ్యక్షులు దాసరి పోలయ్య హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ గతంలో ఎస్‌టి కమిషన్ చైర్మన్‌గా విస్తృత సేవలు అందించాలని గుర్తు చేశారు. వైసిపి ప్రభుత్వంలో గిరిజనులకు సముచిత స్థానం ఉందని వ్యాఖ్యానించారు.



63మంది విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-కావలి

బహుళ జాతి సాఫ్ట్‌వేర్ కంపెనీ "టెక్ మహీంద్ర" ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని ఎంఎస్‌ఆర్ డిగ్రీ కళాశాలలో సోమవారం నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో 63మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంఎస్‌ఆర్ కళాశాల విద్యార్థులు 55 మంది ఎంపిక కాగా, 8 మంది ఇతర కాలేజీ విద్యార్థులు ఎంపికయ్యారు. దాదాపు 450 మంది విద్యార్థులు వివిధ కళాశాల నుండి ఈ ఎంపికల్లో పాల్గొన్నారు. గ్రూప్ డిస్కర్షన్, హెచ్‌ఆర్ రౌండ్లు నిర్వహించిన తరువాత 63 మంది విద్యార్థులను కంపెనీ ప్రతినిధులు ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులకు వెంటనే నియామక పత్రాలను అందజేశారు. ప్రస్తుతం డిగ్రీ చదువుతున్న విద్యార్థులు తమ డిగ్రీ పూర్తయిన వెంటనే చేరవచ్చని, ఇప్పటికే డిగ్రీ పూర్తి అయిన విద్యార్థులు ఒక వారం రోజుల్లో చెన్నయ్‌లోని తమ కంపెనీలో చేరవచ్చని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఒక మంచి బహుళజాతి కంపెనీలో ఉద్యోగ అవకాశం కల్పించిన కళాశాల కరస్పాండెంట్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తల్లపనేని ఉమ, వైస్ ప్రిన్సిపాల్ కిరణ్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్, సుకుమార్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో తహశీల్దారు పరిశీలన

ప్రజాశక్తి-మర్రిపాడు



త్వరలో జరగనున్న ఎంఎల్‌సి ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను తహశీల్దార్ హేమంత్ కుమార్ సోమవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలోని సదుపాయాలు గూర్చి అక్కడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ సమయంలో పోలింగ్ అధికారులు, ఓటర్లకు మెరుగైన సదుపాయాలు కల్పించాలన్నారు. ఆయనవెంట ఎఎస్‌ఒ రామకిశోర్, ఆపరేటర్ హాజరత్ ఉన్నారు.

నైపుణ్య సామర్థ్యాలు పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఇఒ మస్తాన్‌వలీ

విద్యార్థుల నైపుణ్య సామర్థ్యాలను మండల విద్యాశాఖ అధికారి షేక్ మస్తాన్ వలీ పరిశీలించారు. సోమవారం స్థానిక ఎంపిపి ఎస్ షబ్బీర్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతుల వారీగా విద్యార్థుల నైపుణ్యాలు సామర్థ్యాలను పరిశీలించి ప్రతి విద్యార్థి సబ్జెక్టుల వర్క్ బుక్‌లను పూర్తి చేసే విధంగా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలన్నారు. విద్యార్థులకు తెలిసిన విషయాల నుండి తెలియని విషయాలకు బోధనచేయాలని చతుర్విధ ప్రక్రియలలో నైపుణ్యం సాధించే విధంగా పరిసరాలను పరిచయం చేస్తూ నాణ్యతతో కూడిన గుణాత్మక బోధన చేయాలన్నారు. తరగతి గదులు, పాఠశాల చుట్టుపక్కల పరిసరాలు శుభ్రంగా ఉండేవిధంగా ప్రధానోపాధ్యాయులు ఆయాకు సూచనలు ఇవ్వాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజన నిర్వాహకుల, ఆయా హాజరు పట్టీలను పరిశీలించి ప్రతిరోజు ఆయా ఉదయం 8 గంటలకు, 11 వరకు మధ్యాహ్నం 1.30 నుండి 3.00 గంటల వరకు ఉంటూ ప్రతిరోజు నాలుగు సార్లు టాయిలెట్లు శుభ్రం చేయాలని ఆయాకు సూచించారు. అలాగే ఎంపిపిఎస్ యాదవపాలెం పాఠశాల రికార్డులను పరిశీలించి ఆయా పాఠశాలలో ఉండి రోజుకు నాలుగు సార్లు టాయిలెట్స్ శుభ్రం చేయాలని వారు సూచనలు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లియాఖత్, ఉపాధ్యాయులు మున్న పాల్గొన్నారు.

ముగిసిన 98వ గ్రిగ్ పోటీలు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట



మండలంలోని నరసాపురం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సోమవారం నల్లపరెడ్డి శ్రీనివాసరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యువనేత దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి సహకారంతో 98వ గ్రిగ్స్ టోర్నమెంట్స్ ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి కోవూరు నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు హాజరై విజేతలకు మెడల్స్‌ను అందజేసి బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ క్రీడలతో యువత మానసిక ఉల్లాసంతో పాటు, శారీరిక దృఢత్వం పొందుతారన్నారు. డిఎల్‌డిఎ చైర్మన్ గొల్లపల్లి విజయ కుమార్ మాట్లాడుతూ కళ్యాణ్ రెడ్డి ఏ కార్యక్రమం తలపెట్టిన ఆడంబరంగా నిర్వహించడం ఆయనకే సాటి అని కొనియాడారు. ఈ సందర్భంగా క్రీడాకారులు, ఉపాధ్యాయులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబు, వీరి చలపతి, మావులూరు శ్రీనివాసులు రెడ్డి, ఎర్రంరెడ్డి గోవర్ధన్ రెడ్డి, గుణపాటి సురేష్ రెడ్డి, జెడ్‌పి వైస్ చైర్మన్ శ్రీహరికోట జయలక్ష్మి, ఉడత వెంకట శేషయ్య, దేవిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, బందిల వెంకట రమణయ్య, ముంగర వెంకటేశ్వర్లు, దువ్వూరు మధుసూదన్ రెడ్డి, ప్రధానోపాధ్యా యులు నాగేశ్వరరావు, ఝాన్సీలతా, పల్లవి, ముజీర్, పీడీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

లైట్లు లేక ప్రయాణికుల ఇక్కట్లు

ప్రజాశక్తి-బిట్రగుంట

బిట్రగుంట స్టేషన్ నుండి గ్రామంలో వెళ్లే రోడ్డులో వీధిదీపాలు లేక పాదచారులు, వాహనదారులు తీవ్రఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామం నుండి రైల్వే స్టేషన్ రోడ్డులో ఇరువైపులాచెట్లు ఉండడంతో విష సర్పాలు, విషపురుగులు ఎక్కువగా తిరుగుతున్నాయని, రాత్రి సమయంలో రైల్వే స్టేషన్‌కు వెళ్లడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని రైల్వే ఎలక్ట్రికల్ ఉన్నతాధికారులు వీధిలైట్లను ఏర్పాటు చేయాలని ప్రజల కోరుతున్నారు. రైల్వే స్టేషన్‌కు వెళ్లే దారిలో సర్పాల బారిన పడిన సంఘటనలు చాలా ఉన్నాయి.



ఎంఎల్‌ఎ ఆనం రామనారాయణరెడ్డితో మాట్లాడుతున్న నాయకులు

ఎంఎల్‌ఎ 'ఆనం'కు సన్మానం

ప్రజాశక్తి-సంగం

సంగం చెక్‌పోస్ట్ సెంటర్ వద్ద వెంకటగిరి ఎంఎల్‌ఎ ఆనం రామనారాయణ రెడ్డిని సోమవారం ఆయన అనుచరులు కలిసి సన్మానించారు. ఆనం రామనారాయణ రెడ్డి ఆత్మకూరులో ఓ రిసెప్షన్‌కు హాజరయ్యేందుకు వెళ్తున్న క్రమంలో చెక్ పోస్ట్ సెంటర్ వద్ద ఉన్న అనుచరులను చూసి కారు దిగి వారిని కలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు.



చెరువు వేలం వాయిదా

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని వేంపాడులో నిర్వహించిన చెరువు వేలం ఒకే పార్టీలోని ఇరువర్గాల ఆధిపత్య పోరుతో అర్ధాంతరంగా ఆగిపోయింది. 62 ఎకరాల చెరువుకి ఐదు ఎకరాలు మాత్రమే వేలంపాట జరపడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొందరు సచివాలయ నేతలు ఇరిగేషన్ అధికారులతో ముందుగానే సంప్రదింపులు జరుపుకున్నట్లు పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అసలు చెరువు చూడకుండానే చిల్లకర్ర కొట్టుకునేందుకు మంజూరు లెటర్ ఎలా ఇచ్చారని సచివాలయ సిబ్బందిపై అనుకూల వర్గం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎట్టకేలకు అధికారుల ఒత్తిడితో వేలంపాటను వాయిదా వేస్తున్నట్లు పంచాయతీ సెక్రెటరీ డేగ శ్రీనివాసులు తెలిపారు.

గ్రావెల్ అక్రమ దందా..

- పట్టించుకోని రెవెన్యూ అధికారులు
- అతివేగంతో ట్రాక్టర్లు

ప్రజాశక్తి-అల్లూరు



తరలిస్తున్న గ్రావెల్ (ఫైల్)

మండలంలోని బట్రకాగోల్లు గ్రామంలో యథేచ్ఛగా అక్రమ గ్రావెల్ దందా కొనసాగుతుంది. జేసీబీల సాయంతో ట్రాక్టర్ల ద్వారా దర్జాగా ప్రభుత్వ సంపదను పట్టపగలే కొల్లగొడుతున్నా రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు అధికారులకు తెలియ జేసినా ఫలితం లేదని వాపోతున్నా రు. నార్త్ మోపూరు కేంద్రంగా చేసుకొని అంతా తరలిస్తున్నారని లైసెన్సులు లేని డ్రైవర్లు అధిక స్పీడ్‌తో ట్రాక్టర్లను నడపడంతో ప్రమాదాలు జరిగితే ఎవరిది బాధ్యత అంటూ విమర్శిస్తున్నారు. అడ్డూ అదుపు లేకుండా ప్రభుత్వ సంపదను కొల్లగొడుతున్న నేపథ్యంలో ప్రజలు తీవ్రఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి పగలు అనే లేకుండా అక్రమ గ్రావెల్ తరలిస్తుంటే గ్రామస్తులు హెచ్చరించినా దోపిడీదారులు పట్టించుకోవడంలేదని తెలియజేశారు.

నార్త్‌మోపూరు గ్రామానికి చెందిన నెల్లూరు నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ నిత్యం ప్రభుత్వ సంపదను దోచుకుంటూ పోతుంటే రెవెన్యూ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. అదుపు లేకుండా ట్రాక్టర్లు రేయింబవళ్లు తిరుగుతున్నాయన్నారు.



ఈ గ్రామంలో ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు ఉన్నా లైసెన్స్ లేని డ్రైవర్లు అధిక స్పీడుతో ట్రాక్టర్లలో ఇష్టారీతిగా గ్రావెల్ తరలించకపోవడం దుర్మార్గపు చర్యగా కొనియాడారు. ఇలాంటి వ్యక్తులపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు.



ఘనంగా తెప్పోత్సవం

ప్రజాశక్తి-కావలి

కావలి చెరువు వద్ద మహాకాళేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాలలో భాగంగా అర్చక స్వాములు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో పార్వతీపరమేశ్వరుల తెప్పోత్సవం ఘనంగా నిర్వహించారు. శివరాత్రి పర్వదినాన కళ్యాణం, లింగోద్భవం, అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, భక్తులు భారీ ఎత్తున తరలి రావడంతో తిరునాళ్ల వాతావరణం నెలకొందని, ఆలయ నిర్వాహకులు ఏటూరి రామిరెడ్డి తెలిపారు.

పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపునకు ప్రచారం



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

తూర్పు రాయలసీమ (చిత్తూ రు, నెల్లూరు, ప్రకాశం) ఎంఎల్‌సి ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలనా ప్రజాసంఘాల నాయకులు సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 13వ తేదీ జరగనున్న శాసనమండలి ఎన్నికలలో బరిలో ఉన్న పట్టభద్రుల అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డిలను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రశ్నించే తత్వం కలిగిన పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమలో ఎపి రైతుసంఘం మండల కార్యదర్శి లక్కు కృష్ణప్రసాద్, ఆవాజ్ రాష్ట్ర నాయకులు యస్థాని ఆధ్వర్యంలో పట్టణంలో పలు ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు.



ప్రజాశక్తి- విడవలూరు : మార్చిలో జరిగే తూర్పు రాయలసీమ ఎంఎల్‌సి అభ్యర్థులుగు పోటీ చేస్తున్న పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని యుటిఎఫ్ నాయకులు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టభద్రుల నియోజకవర్గం అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యాయ అభ్యర్థిగా పొక్కిరెడ్డి బాబురెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు గెలిపించాలని కోరారు. ఈ మేరకు వారు ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంచారు. కార్యక్రమంలో విడవలూరు మండల కౌలు సంఘం నాయకులు, యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.